# ధనం చేసిన దేవత

"ఉన్న డబ్బంతా దొంగలకీ, కోర్టులకీ అప్పచెప్పి, ఇల్లు అమ్ముకుని, పొలాలు వదులుకుని, జమీందారుగా ఉండవలసిన నేను గుమాస్తాగా మారుతూంటే, వేలకొద్దీ రూపాయిలు ఇయ్యలేని రక్షణ ఈ నూరు రూపాయిలూ ఇస్తాయా? ఇన్ని వేల నష్టమూ కలిగాక ఇది లెఖ్ఖా?'

'కాని, అన్నీ పోయాక ఈ నూరూ కూడా వదులుకుంటే లాభం ఏమిటి? ఉన్న దానితో సర్దుకోవాలి కాని వేలు పోయాయని వందలుకూడా వదులుకుంటామా?'

'ఎప్పుడు నమ్మవు పార్వతీ. ఈ పజిల్లో నాకు తప్పకుండా ప్రైజ్ వస్తుంది.... మూడు, అయిదు, తొమ్మిది - మూడూ సరియైన అంకెలే. అందుకే సంఖ్యాశాస్త్రంలో అందెవేసిన చెయ్యి... ... నా అదృష్టం ఇందులో నిర్ణారణ కావాలంటున్నాడు'

'మంచి వెర్రి! అదృష్టం అంటే ఎన్ని విధాల రాకూడదండీ! చేతిలో ఉన్నది ముందు వెళ్ళక ఈ మాటలు కనిపించవు. ఎన్ని పజిల్సు కట్టాము కాదు! ఎన్ని లాటరీలు వేశాము.... ఒక్క దానిలో పది రూపాయిలు వచ్చాయా? ఇవ్వవలసిన విధంలో దేముడు ఇస్తాడు. ఈ పజిలుకి నూరు రూపాయిలు పాడు చెయ్యకండి'

'ఈ అదృష్ట వాదనతో ఈ ప్రాణం పోయి వస్తోంది పార్వతీ! నెలకై వేలూ పైకై వేలూ వచ్చే వాళ్ళంతా అదృష్టం మీద నమ్మకం ఉంచి కట్టడం మానేస్తే ఏమవును? ఆ అదృష్టం ఇలాగే వస్తుందను కోకూడదూ?

'కనిపించని అదృష్టంకోసం కనిపించే ఈ ధనంతా వదలగలమా?'

'సాహసం ఉండాలి పార్వతీ.. ధైర్యే సాహసే లక్ష్మీ అన్నారు. వెంకట్రావు చూడు...దు లాగ్గా ఇరవై వేలు కొట్టాడు.'

'డబ్బున్నవాళ్ళకి అన్ని విధాలా వస్తుంది. మనకి రోజులు బాగులేనప్పుడు ఊరుకోవడం మంచిది కాదుటండీ? ఈ సమయంలో ఏది కలిసివస్తోంది గనక? ఆఫీసరుతో పోట్లాట అలాగే ఉంది... దావా పోనేపోయింది. ఆరు వేలు వచ్చే భూములు ఆరు వందలకి తగ్గాయి. కని నెత్తిమీద తంతోంటే ఏమిటి లాభిస్తుంది?'

'ఈ దేవత ఎంతదూరం పరిగెట్టించ గలదో చూస్తాను పార్వతీ ఉదయం కాస్త పెందరాళే లేపు ..పోస్టాఫీసులో డబ్బు కట్టేసి, రిజిస్టరీ చేసేసి మరీ వెళ్తాను ఆఫీసుకి'

'పోనీ...కొంచెం తక్కువ కట్టకూడదు టండీ పదో, ఇరవయ్యో...'

'నీకు తెలీదు పార్వతీ......ప్రస్తుతం తొంభై ఏడు నాకు అదృష్ట సంఖ్య. అదీ కాక, కిసాల్యావస్థ నరిపోకదానికి ఆ మాత్రం వెయ్యకపోతే ఎలాగ? అక్కడికీ సగం మాత్రమే వేస్తున్నాను డబ్బు లేక...'

'ఏమో...మీ ఇష్టం చెప్పాను- ఇకేం చేస్తాను?'

'మంచిదానివిగా...ఈ ఒక్క సారి...'

శర్మ అక్కడితో వాదన ఆగినందుకు సంతోషించాడు. ఏమనుకుందో, పార్వతి పడుకుంది ఇంక మాట లాడకుండా

[illegible] మీద ఉంచిన మంచినీళ్ళు తాగి, సిగరెట్ ప్రక్కకి నెట్టి [illegible], శర్మ ఆలోచనలో పడ్డాడు [illegible] దగ్గరగా కాలోంది సిగరెట్ [illegible] పరిమళం [illegible]

గుమాస్తాగా పని చేస్తున్న శర్మ ఒకనాడు పెద్ద జమీందారు కొడుకు. మేడలలోనూ, మిద్దెలలోనూ హాయిగా నివసించి, సుఖాలకి అలవాటు పడ్డాడు

కాని, కాలం అతనికి చెయ్యని నేరానికి శిక్ష విధించింది. తండ్రిమరణంతో బాటే పెద్ద అప్పులు బయటపడ్డాయి. తరువాత ఇంట్లో దొంగలు పడ్డారు. మాస్తుండగా ఆస్తంతా ఎగిరిపోయింది. ఇంటర్ మీడియేట్ ప్యాసయిన అదృష్టంతో శర్మ గుమాస్తాగా ఉద్యోగం సంపాదించాడు

మొదటినుంచీ శర్మకి పజిల్సులో చాలా సరదా. ఉద్యోగం మొదలుపెట్టిన దగ్గర నించీ అతను తన దుర్గతికి చాలావిచారించేవాడు. పూర్వస్థితి ఏవస్తైనా [illegible] అతనికి గాయాన్ని కలిగిస్తుంటేది. విచార మైన హృదయంతో అతను కొన్నిగంటలు గడిపేవాడు.

కాని, ఆ నిరాశలలో అతనికి తాత్కాలికంగా అదృష్టమే కొత్త ఆశని ఇచ్చేది. ఎంత ఆశ్చర్యకరంగా ఆస్తి పోయిందో అంత ఆశ్చర్యకరంగా ఆస్తి వస్తుందని అతను నమ్మేవాడు. ఆ ఆశతోనే అతను జీవితం సాగిస్తున్నాడు.

అతనెన్నో పజిల్సు కట్టాడు. వాటిలో లాభం లేకపోయినా అతనికి కొంతకొంత పనికివచ్చాయి. ఇంతటిలో 'లక్ పజిల్స్' అరవై వేలరూపాయలు ఆఫర్ చేశాయి. వాటిలో తప్పకుండా పెద్ద మొత్తం లాభిస్తుందని అతని నమ్మకం. సంఖ్యాశాస్త్రం [illegible] జ్యోతిష్యం కూడా చాలా ఉత్సాహం కలిగిస్తున్నాడు.

పార్వతికి ఇంత డబ్బు పజిల్సులో పెట్టడం ఏమీ బాగా కనిపించలేదు. చేతిలో ఉన్న డబ్బు వదులుకుని, దైవం మీద భారం వెయ్యడం ఏమిటని ఆమె వాదన.

ఇదంతా ఆలోచించుకుని శర్మ ఆ

శ్రీ ఇచ్ఛాపురపు జగన్నాథరావు

డబ్బుకట్టడానికే నిశ్చయించుకుని, వెళ్ళి పడుకున్నాడు.

* • *

ఉదయం శర్మచాలా ఉత్సాహంగా లేచాడు. ఏడున్నర అయేసరికి కాఫీ, స్నానం ముగించి, శుభ్రంగా బట్టలువేసుకుని బయలుదేరాడు. తొంభై ఏడు కాపన్లూ జాగ్రత్తగా కవర్లోపెట్టి, పార్వతిని పిల్చాడు.

'...డబ్బు ఇస్తావా?'

పార్వతి అతనివంక అదోవిధంగా చూసింది.

'పెట్లో కవర్లో ఉన్నాయి. సరిగ్గా నూరే ఉన్నాయికూడా. తీసుకోండి'

శర్మపెట్లో ఉన్న కవరుతీసి, లాల్చీ ప్రక్క జేబులో వేసుకుని, బయటికి దారి తీశాడు.

అసలు తిన్నగా పోస్టాఫీసుకి పోవడమే శర్మ ఉద్దేశం. కాని దారిలో నాగేశ్వరం కనిపించి "కాఫీ త్రాగుదాం, ర"మ్మన్నాడు.


ప్రాణమిత్రుడు కనక నాగేశ్వరంమాట తీసేలేక శర్మ బయలుదేరాడు. కాఫీ త్రాగి, వేరే ఇంకో జేబులో ఉన్న చిల్లర తీసి బిల్లుచెల్లించి ఇద్దరూ బయటికి నడిచారు.

అక్కడనించి శర్మ పోస్టాఫీసుకి వెళ్దామనుకున్నాడు. కాని ఇంతలో తహసీల్దారు కనిపించాడు. అతనితో కొంత దూరం నడవటం తప్పలేదు. అక్కడనించి తప్పించుకుని వచ్చేసరికి శర్మకి తలప్రాణంతోకకి వచ్చింది. హుషారుగా పోస్టాఫీసుకి వచ్చాడు. జనం చాలా సమ్మర్దంగా ఉన్నారక్కడ. వాళ్ళందరినీ తప్పించుకుని, అతి కష్టంతో కౌంటర్ దగ్గరకివెళ్ళి ఒక మనియార్డర్ ఫారమ్ తీసుకున్నాడు శర్మ.

కాలమ్స్ అన్నీ నింపి డబ్బుతీద్దామని చొక్కా జేబులో చెయ్యి పెట్టేసరికి ఆ చెయ్యి అడ్డూ ఆపూ లేకుండా వెళ్ళి ధోవతితో సంబంధం కలుగజేసుకుంది. తృళ్ళిపడి, మనియార్డర్ ఫారమ్ అలాగే వదిలి, శర్మ రెండు చేతులూ రెండు జేబులలోనూ వెదికాడు; కాని, ఏమీ ఫలితం కనిపించలేదు. దేవతలూ రాక్షసులూ పట్టుపట్టి తన అదృష్టాలని ఆపుతున్నారా అని ప్రశ్నార్థకంగా చూచాడు శర్మ ఆకాశం వేపు...అక్కడ అతని కెవ్వరూ కనిపించక తన చుట్టూ చూచుకున్నాడు; అక్కడ అందరూ కనిపించినా ఎవ్వరూ అతనికి జవాబు ఇవ్వలేదు. పైగా,

'ఏమిపోయిందండీ?' అన్నారొకరు...


'జేబు కొట్టేశారు కాబోలు' అన్నారింకొకరు...ఆయన అలాగ అనగానే చుట్టూ ఉన్నవారంతా తమ జేబులు గుండెలని బాగా తడిమిచూసుకుని అవీ, వాటిలోనివీ భద్రంగా ఉన్న విషయం ధృవపరచుకున్నారు...ఈలోగా కొంతమందికి గుండె ఆగినంత పనిఅయి, ఆ విషయం ధృవపడడం జరిగాక మళ్లా కొట్టుకోసాగింది.



"నూరురూపాయలు నాజీవితంలో ఏమాత్రం విలువంటావు?"

అంతా శర్మచుట్టూ మూగారు; అందరూ అతనిని ఏమిటిపోయినదీ, ఎంతపోయినదీ అడుగుతున్నారు. కాని అతను జవాబు చెప్పే స్థితిలో లేడని తెలుసుకొని ఎవరి మట్టుకువారే ఏదో సర్దుకొంటున్నారు. సర్వమూ పోయాక మనిషి ఎలాగ ఉండాలో శర్మ ఆ క్షణంలో అలాగ ఉన్నాడు. 'ప్రపంచం గురించి నీ ఉద్దేశం ఏమిటి?' అని ఎవరేనా అతని నప్పుడు ప్రశ్నించి, ఆ ప్రశ్న అతనికి వినిపించి, అతను జవాబిస్తే, బహుశా... 'ప్రపంచం అంటే జేబుదొంగలతోనూ, రాక్షసులతోనూ కూడిన నరకం' అని ప్రత్యుత్తరం ఇచ్చేవాడు!

ఏమైనా, శర్మ ఆనిముషంలో పూర్తిగా వేదాంతి అయిపోయాడు.



అదృష్టం, యోగం అనేవి ఎంతో మహిమ కలవని అతను అంగీకరించాడు. పార్వతి మాటలు జ్ఞాపకం వచ్చి తలతడుముకుని, ఇంటి త్రోవ పట్టాడు...తేలికైన జేబుతో; బరువెక్కిన గుండెలతో అడుగడుగునా అతను ఏదో నేరం చేసినట్లూ, పార్వతియెదుట తలఎత్తలేనట్లూ బాధపడుతున్నాడు.

మెట్లెక్కుతూంటే శర్మకి ఒక ఆలోచన తట్టింది...తనకి ఆ నూరురూపాయీలూ అనుభవించే యోగంఉంటే, ఆ మొత్తం పోకపోను. కాని ఎలాగా పోయింది కనుక దానిని పజిల్స్ ఎడిటర్ తినడంకంటె ఈ సామాన్యుడు తినడం చాలా మంచిది! ఈ ఉద్దేశం తట్టగానే అతను చిన్నగా నవ్వాడు; చక్కటి కథ! మంచి చేతగానితనం!

సిగ్గుపడుతో శర్మ తలుపుకొట్టాడు. కొంచెం సేపట్లో పార్వతి వచ్చి తలుపు తియ్యగానే తలవంచుకుని అతను లోపలికి నడిచాడు...ఆమె మాటే వినిఉంటే...!

'అలా ఉన్నారేం?......డబ్బుపంపే శారా?'

ఏదో బట్ట మడతపెడుతూ పార్వతి అడిగింది...అతను తనని ఆ ప్రశ్న వేసుకొన్నాడు. కొంచెం ఆగి...

'ఎవరికి?' అడిగాడు.

అర్థంకానట్టు నవ్వింది పార్వతి...... అతన్ని చూడడంమాని, మళ్ళా విడమరచి అడిగింది...

'డబ్బు-పజిలుకి పంపలేదూ?'

'పంపాను-డబ్బు పంపాను...'

'మరి ఎంట్రీలు?'

అతను చేతిలోని ప్యాకెట్ క్రింద పడేశాడు. అది ఎంట్రీలు ఉన్న కవరు... పార్వతి ఆశ్చర్యంగా చూసింది.

'రేపటితో గడువుసరి కాబోలు?'

'సరే......'

'మరి డబ్బు పంపి ఇవి ఎందుకు పంపలేదు?'

'డబ్బువాళ్ళకి పంపలేదు...'

'మరి?...మరి!'

కత్తిరించిన జేబులోంచి చెయ్యి పైకి పెట్టి చూపాడు శర్మ...పార్వతికి అర్థమై త్రుళ్ళిపడింది.

'పోయిందా?'

'ఔను...'

'రోజులు!!'

'అవును...కష్టపడి నా ఫలందక్కని... రోజులు!'

అతను భోజనంచేసి ఆఫీసుకి బయలుదేరాడు. అక్కడ అందరికీ 'ఆ విషయం' తెల్సిపోయింది.

'పోలీస్ రిపోర్టు ఇయ్యి' అన్నాడొక మిత్రుడు.

'ప్రశ్న చెప్పించు. పల్లెలో మంచి జ్యోతిష్కులు ఉంటారు' అన్నాడింకొక మిత్రుడు.

అన్నిటికీ శర్మ చిరునవ్వు సమాధానంగా ఇచ్చి కలం తీశాడు.

* * *

పార్వతికి కళ్ళనీళ్లు తిరిగాయి.

డబ్బు పోయిందని కాదు; శర్మ అంత బాధ పడవలసివచ్చినందుకు. ఆ నూరూ పజిల్‌లో పోతే ఆ బాధ లేదు...కాని...

తను శర్మని వివాహం చేసుకొనేసరికి ఈ పరిస్థితి లేదు......నాలుగేళ్ళ క్రిందట అతనికి ఇంకా ఎక్కువ ఆస్తి ఉండేది.

ఆలోచిస్తూ, పార్వతి చాకలి తెచ్చిన బట్టలు సర్దడానికి పెట్టె సర్దుతూంది. పరధ్యానంగా పెళ్లినాటి ఫోటోకోసం వెతుకుతూ బట్టలన్నీ ఈవల పడేసింది.

అడుగున ఉన్న కవరు తీసింది. అందులోనే ఆ ఫోటో, రెండేళ్ల క్రిందట పుట్టి నిముషం చనిపోయిన పాపఫోటో ఉండాలి. ఆ పటాలు రెండూ గతానివే! ఇప్పుడు విప్పకూడదనుకుంది... కాని విప్పింది...

నూరు రూపాయీల నోటు!!

తన కళ్ళని తానే నమ్మలేక పార్వతి మరోసారి చూసింది. అచ్చంగా నూరు రూపాయీల నోటు!

అయితే—!......పార్వతి ఆలోచించింది...ఆ ఫోటోలున్న కవరు శర్మ జేబులో పెట్టుకున్నాడు కాబోలు!... ఆ ఫోటోలు...అయ్యో!

పార్వతి పెద్దకళ్ల నిండా నీరు నిండింది. తన ప్రాణప్రదంగా గణించిన బంగారు రోజులకి జ్ఞాపకచిహ్నంగా చూసుకొంటోన్న ఆ ఫోటోలు పోయాయా?

కాని, పార్వతి వెంటనే తేరుకుంది. ఇప్పుడేమిటి చెయ్యాలి?

ఈ నూరురూపాయిలూ ఇచ్చేస్తే శర్మ తప్పక పజిల్సుకి పంపేస్తాడు. పజిల్సులో డబ్బురావడానికి అవి రోజులు కావు. జరిగే విషయాలన్నీ అందుకు సాక్ష్యమే.

కనుక, ఈ రెండురోజులూ ఊరుకుని ఆ తరవాత అతనికా డబ్బు ఇచ్చేస్తే సరిపోతుంది. 880 వ నంబరుపస్తే ఆరు దురదృష్టసంఖ్య కనక అతను ఆ పది పజిల్సుకి కట్టడు. తరవాత మాసుకోవచ్చు.

కాని, ఈ ఎంట్రీలలో ఆల్ కరెక్ట్ ఉంటే?

పార్వతి ఒక్కసారి కంపించింది... నిజంగా ఉంటే?

కాని మరుక్షణం దేవతలూ, కర్మ, రోజులూ ఆమెని అలాటి విషయమేమీ జరుగబోదని ఒప్పించినై...కాని... ఏమో?

ఆ కవరు మళ్లా మామూలుగా పెట్టె అడుగున పెట్టి పూర్తిచేసిఉన్న ఎంట్రీలు కూడా బట్టలఅడుగున దాచి పార్వతి పెట్టె సర్దడం పూర్తి చేసింది.

ఆ పని పూర్తిచేసి మంచంమీద పడుకోబోయేసరికి ఆమెకి జరిగినదంతా ఒకసారి జ్ఞప్తికివచ్చింది...ఆనాటి స్థితి పాప...

పార్వతికి కళ్లనీళ్ళు తిరిగాయి.

*   *   *

రాత్రి శర్మ భోంచేస్తూంటే అతను పార్వతి ఎందుకో చాలా బాధపడుతూందని గ్రహించాడు...అతను ఆఫీసు పనిలో చాలావరకు తన విచారాన్ని తగ్గించుకున్నాడు. కాని, పార్వతి ముఖంలోని దుఃఖం అతనికి మళ్లా బాధకలిగించింది.

ఎలాగో భోజనాలు ముగించి, పార్వతి వచ్చింది.

తమలపాకులు పుచ్చుకుంటూ, ఆమె కళ్ళల్లోకి చూస్తూ శర్మ సానునయంగా అన్నాడు...

'కష్టాలు కలకాలం కాపురం ఉంటాయా పార్వతీ?'

పార్వతి మాటలాడలేదు. జరిగిన సంగతి చెప్పడమా మానడమా అని ఆమె రభసపడుతోంది...అడుగడుగునా అలాగ చెయ్యడంలోని లాభనష్టాలు ఆమె కళ్లకి కనిపిస్తున్నాయ్. అందుచేత పరధ్యానంగా... 'మన అదృష్టం' అని అన్నది.

'నూరురూపాయిలు నాజీవితంలో ఏమాత్రం విలువ ఉన్నవంటావు?... నువ్వు వాటికోసం కంటినీరు పెట్టడం.'

పార్వతి తలఎత్తి చూచింది విషాదంగా.

'అదృష్టం ఉంటే అదే వస్తుందని నువ్వే చెప్పావుగా! నువ్వే దాన్ని కాదంటే ఎలాగ?...'

'నేను డబ్బుకోసం విచారించడం లేదు' గాద్గదికంగానే అంది పార్వతి. 'మనదురదృష్టాన్నిగురించే విచారిస్తున్నాను. అదృష్టందానంతటఅదివస్తుందని...మీరు అంటారా?'

హాటాత్తుగా వచ్చిన ఈ ప్రశ్నలోని గాంభీర్యానికి కొంచెం ఆశ్చర్యపడ్డాడు శర్మ. కొంచెంసేపు ఆలోచించి...

'అదృష్టమూ, దురదృష్టమూ వాటంతటఅవే వస్తాయని నిశ్చయంగా అంటాను' అన్నాడు.

'సరే...అయితే మరేమయినా మంచి విషయంగూర్చి మాటలాడండి...'

తెల్లబోయాడు శర్మ, పార్వతికి పిచ్చి ఎత్తిందా? తీక్షంగా ఆమె కళ్లలోకి చూచాడు...పార్వతికి మతి చలించిందా?

'సినీమాకి పోదామా?'

'పద'

ఆరాత్రి గడిచిపోయింది. మరునాడు సాయంత్రం ఆఫీసునించి వచ్చేసరికి శర్మ చాలా సంతోషంగా ఉన్నాడు. పార్వతి అతని ఉత్సాహం చూసి తెల్లబోయింది.

జేబులోంచి ఒక కవరు తీసి పైన పడేస్తూ, 'అది చదువుపార్వతీ' అన్నాడు.

పార్వతి చదివింది...

శ్రీ శర్మగారికి...

మీరు కాఫీహోటల్ నుంచి వస్తూంటే నేను జేబు కత్తిరించాను...డబ్బు చాలా అవసరమై. కాని, నాకు దొరికిన కవర్ లో డబ్బు లేదు...ఈ ఫోటోలు దొరికాయి.

గతించిన దినాలని వీటిలో జాగ్రత చేసికొన్న మీ ఆనందం పాడు చెయ్యను. అందుకే వీటిని తిరిగి పంపిస్తున్నాను.

భవదీయుడు

— ! —

32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో., వారి
(రిజిష్టర్డు)
కుష్ఠు, బొల్లి, సుఖరోగాది
చికిత్సలకు నేడే సంప్రతించండి.
నకలుమందులు చూసి మోసపోకుడు
అన్నిభాషలలో కేట్లాగు ఉచితము.
హెడ్ ఆఫీస్: రెడ్డి అండ్ కో.,
గోపాలపురం.
(తూర్పుగోదావరి)
బ్రాంచిలు:- నెల్లూరు, బెజవాడ, రాజమండ్రి
సికింద్రాబాద్, విశాఖపట్నం, బరంపురం
మొదలగు పట్టణములలో

మెరిల్
చాలామంచి
డ్రైబ్యాటరీ రేడియో!
బుష్
బ్రిటన్స్ బెస్టుకరెంటు &
డ్రైబ్యాటరీ రేడియో!
డిస్ట్రిబ్యూటర్లు:
నారాయణ్ రేడియో స్టోర్సు
ప్రకాశం రోడ్డు, గవర్నరుపేట, బెజవాడ 2.
ఎవరెడీ బ్యాటరీలు నమ్మకమైనవి ఎల్లప్పుడును దొరకును.

పార్వతి కళ్ళల్లో ఆనందం చిందులాడింది...

'ఆ ఫొటో లేవీ?' అంది ఆతృతగా... శర్మ ఇచ్చాడు. తీసుకుంది. ఒక్కసారి గుండెలు మండినట్లు అనిపించింది పాప ఫొటో చూడగానే.

శర్మ పార్వతిని సముదాయిస్తూ...'అలా విచారిస్తే ఎలాగ పార్వతీ?...నువ్వే చెప్పావుగా అదృష్టమూ దురదృష్టమూ వాటంతట అవే వస్తాయని! ఏమీ చెయ్యలేనిదానికి..'

పార్వతి తల వంచుకుంది. కళ్ళని తుడుచుకుంది. జాగ్రత్తగా మళ్లా పెట్టిలో పెట్టింది.

కొంచెంసేపు నిశ్శబ్దంగా గడిచిపోయేక శర్మ......'కాఫీ ఇస్తావా పార్వతీ?' అన్నాడు.

తృప్తిపడి, పార్వతి తొందరగా ఫ్లాస్కులో ఉంచిన కాఫీ కప్పులో పోసి ఇచ్చింది

కొంచెం కాఫీ తాగి పార్వతి కళ్లల్లోకి చూస్తూ......'ఆ కూపన్లు ఏం చేశావు?' అన్నాడు.

పార్వతి తెల్లబోయింది......ఏమిటి చెప్పడమో ఆమెకి బోధపడలేదు. ఏదో చెప్పడానికి నిశ్చయించేసరికి ఆలశ్యం అవడంవల్ల నిశ్శబ్దంగా ఊరుకుంది. అంతరంగంలో రేగుతున్న దుఃఖమూ, ఈ సందిగ్ధతా ఆ కింకర్తవ్యతా మూఢురాలిని నేరస్థురాలిలాగా చూపుతున్నాయ్.

'—కొంపతీసి కాల్చి లేదు కదా?'

శర్మగొంతుకలో ఆతృత అంతా కనిపిస్తూంది. ఆ ప్రశ్నే పార్వతికి సమాధానాన్ని వప్ప చెప్పింది. నిశ్శబ్దం కొనసాగించింది పార్వతి.

ఆశలు అడుగంటినట్లు పార్వతిని చూస్తూ..."నేననుకున్నాను...కని పెంట తరుముతూంది' అని, సగం తాగిన కాఫీ కిందపెట్టి తొందరగా బయటికి నడిచాడు శర్మ.

* * *

రాత్రి విసుగుగా ఇంటికి వచ్చాడు శర్మ ఊరంతా తిరిగి, ఎక్కడా ఖాళీ కూపన్లు దొరకక అతను చిరాకుగా ఇంటికి వచ్చాడు. వస్తూ నే పెళ్లి తనగదిలో కూర్చున్నాడు.

కాలం జరుగుతూంది; గడియారం తిరుగుతూంది. పది కొట్టింది.

'భోజనానికి లేవరూ ?' అందిపార్వతి భయపడుతూనే అతనిగది గుమ్మందగ్గరకి వెళ్లి.

శర్మగిరుక్కునలేచి, 'అండి ఒక్కటే తక్కువైంది!...ఆ నూరురూపాయిలూ కూడా ఎందుకు పొయ్యిలో పెట్టలేదు?... నువ్వుపోయి భోజనంచెయ్యి. నాకా కలి కావడంలేదు' అన్నాడు.

'వాటిని చూస్తే మీరు చికాకుపడతారనే కాల్చేశాను. నేనేమి చేసేది?' అంది పార్వతి.

'హుఁ. నువ్వేమి చేస్తావు! నాకు తెల్సును ఈ పజిల్‌లో ప్రైజ్ రాకతప్పదని...బంగారం తాకట్టుపెట్టైనా పజిల్‌కి కట్టితీరుదామనుకున్నాను...నువ్వు రాక్షసిలాగ—వెధవ వందకోసం...'

శర్మ కోపం ఆగలేదు. తొందరగా పెట్టి తీసి రెండుకవర్లూ తీశాడు—అందులో ఫొటోలున్న కవరుని పెట్టిలోపడేసి, రెండకవరుని తీసికెళ్లి బెడ్‌లాంపులో అంటించాడు...

'వెధవ వందరూపాయిలు! మీ నాన్న దగ్గర ఎన్ని వేలిలాటివి? నా వంద మాత్రమే నీకు కావాలా?...నాకు మిగులబెడతావు! ఇంటర్‌మీడియెట్ ప్యాసయ్యావు. ఆ మాత్రం బుద్ధిలేదూ?'

కవర్ కాలింది...మంట ఒక్కసారి వచ్చి, పార్వతి కళ్లలో ప్రతిఫలించి, వాటిలోని ఆర్ద్రతని వ్యక్తంచేసింది. కవరంతా కాలేక ఆనుసిని చేతిలో వేసుకున్నాడు శర్మ.

'నీ అన్నలూ, తండ్రీ ధనవంతులు... నేను బీదవాడిని. ఇది మాకు భేదం— అంతేకదూ ?'

పార్వతికి కొంచెం కోపం వచ్చింది. తను చెయ్యని నేరాలకి తనని ఎన్నివిధాలుగా శిక్షిస్తున్నాడు!

'నే నలాగ ఏమీ అనలేదు.'

'ఔను...నువ్వనలేదు...కాని నీ ఉద్దేశం అదే. వెధవ నూరురూపాయిలు తగలపెడతానని కూపనులు కాల్చేశావు... ఇప్పుడు డబ్బు మిగిలిందా ?'

'నే నెందుకు కాల్చలేదు. డబ్బు పోలేదని తెలియకముందే ఆ పనిచేశాను... మీరే గంటకొకమాట ఆడి, ఊరికే బాధపడి నన్ను బాధపెడుతున్నారు.'

'ఔనౌను. బాధేగా ఉన్నమాటంటే, నేను చెప్పకముందే నీకు తెలుసును డబ్బు పోలేదని...ఇంక మాయచెయ్యకు అనవసరంగామాటలు మీరావంటే—'

'ఏమిటి చేస్తారు—?'

'నాకు తెల్సును నువ్వా మాట అంటూ


కాశ్మీర్


అన్నిదగ్గులకు అమోఘమైనది

గిరిజా & కో; రాజమండ్రి



ఫోటో మార్కు పరిమళ వక్కపొడి

ప్రస్తుతంలభించగల వక్కపొళ్లలో మా ఫోటోమార్కు పరిమళ వక్కపొడి శ్రేష్ఠమైనది.



5 పలములు (15 తులములు) ప్యాకెట్లలోను, విడిగా ఒకమణుగు టిన్నులలో తక్కువ ధరలకు (F. O. R. మదరాసు డెలివరి) సప్లయిచేయగలము.

పర్లాకిమిడి, రాజమండ్రి, విజయనగరం మొదలగుచోట్లలో ప్రసిద్ధిపొందినది.

మీకు కావలసిన వివిధరకముల వక్కలకు మాకు వ్రాయండి.

యె. సుబ్బరాయులుశెట్టి అండ్ సన్సు,

132, ఆదియప్పనాయకన్ వీధి, మద్రాసు - 1.

తంతి: "SUPERIOR" టెలిఫోను: నం. 4764.

వని.. ముండే. నీ ఆస్తికి జడిసి నీకు లొంగుతాననుకుంటున్నావు కాబోలు...అంత పౌరుషం ఉందేం? 'ఏం చేస్తా' నని అడుగుతున్నావా?'

పార్వతి దుఃఖాన్ని ఆపుకుంటూంది... ఒక వేపున తన పరిస్థితికి ఆమెకి అసహ్యం వేస్తూంది. క్రమంగా కోపం ఎక్కువ అవుతూంది. గాద్గదికంగానే.. 'నా కేమీ దాసీ పని కాదిక్కడ. నిన్నను అంతా అదృష్టంమీద ఉంటుందని మీరే అన్నారు. ఇవేళ నేనేదో చేశానని ఊరికే తిడుతున్నారు. మీ ఇష్టం వచ్చినట్లు నన్నూ మా వాళ్ళనీ తిడుతున్నారు. సంవత్సరం అయింది అన్నయ్యా మీరూ మాటలు అనుకుని. ఊరిలో ఉన్నా ఒక్కసారి వెళ్ళకుండా మీ ఇష్టం చెల్లిస్తే ఇది శాస్తి...'

ఆమెకి ఉద్రేకం ఎక్కువౌతూంది అతని అహంకారం చూసేకొలది. అతనికి ఉడుకుమోతుతనమూ ఎక్కువైంది— డబ్బూ పోయింది—భార్యచేత మాటలూ పడుతున్నాడు!

'నోర్మూయ్' అన్నాడు కోపం అంతా చూపిస్తూ.

'మూసుకుంటాను...తిప్పు తమదీ, శత్రువాదీను...ఏమైనా అంటే—'

శర్మ ఛడాలున చెంపమీద కొట్టాడు పార్వతిని—బలంగా వస్తూన్న దుఃఖాన్ని ఆపుకుంటూ ఆమె తన గదిలోకి పోయి మంచంమీద పడుకుంది. రాత్రి గడుస్తూంది.

* * *

ఉదయం అయేసరికి లేచి శర్మ ముఖం కడుక్కొని వీధిలోకి నడిచాడు. గదిలో గోడలకి కాగితంమసి కనిపించింది...అతని గుండె ఝల్లుమంది. తొందరగా బయటికి వచ్చాడు అవతల పనిచేస్తున్న పార్వతి కంటపడకుండా.

హొటల్లో కొంచెం టిఫిన్ తిని, కాఫీ త్రాగి ఆఫీసుకి వెళ్లి కూర్చున్నాడు. బంట్రోతు తప్ప ఇంకెవరూ రాలేదు. కుర్చీలో జేరబడి రాత్రి జరిగినదంతా ఆలోచిస్తున్నాడు. ఆలోచించిన కొద్దీ అతనికి స్వీయప్రవర్తనలోని నైచ్యంవ్యక్తం అవుతూంది పార్వతి తాను చికాకు పడకుండా ఉండాలని ఆ కూపన్లు తగలపెట్టి ఉంటుంది. తాను ఆమెకి అతీతమైన పరిస్థితుల్లో జరిగినవాటికి ఆమెని బాధ్యురాలిగా చేసి తిట్టి కొట్టాడు ఆమెని—

అతను చాలా సిగ్గుపడ్డాడు జరిగినదానికి. పార్వతికి క్షమాపణ చెప్పడానికి అంతరంగం తొందర పెట్టసాగింది.

లేచాడు, రెండడుగులు వేశాడు.

భార్యకి క్షమాపణ చెప్పడమా? భర్త వెయ్యి చికాకుల్లో మునిగి ఉంటే అతను అన్న ప్రతీమాటకీ ఎదిరించి జవాబు చెప్పడమా? సిగ్గు ఉండక్కర్లా?

వెనుకదిరిగి మళ్ళా కుర్చీలో కూర్చున్నాడు. ఏమిటి చెయ్యడం అని అతను తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. విధీ, పౌరుషమూ మధ్యయుద్ధం జరుగుతోంది.

విధి గెలిచింది. పార్వతికి క్షమాపణ చెప్పడానికి నిశ్చయించి తొందరగా ఇంటికి బయలుదేరాడు శర్మ 'పాపం, రాత్రికూడా ఆమె భోజనం చేసిఉండదు... ఉదయం కాఫీ త్రాగిందో లేదో' అని ఆలోచిస్తూ వేగంగా ఇల్లు చేరుకున్నాడు.

తలుపుతాళం పెట్టి ఉంది. అతను తెల్లబోయి చూస్తూంటే ప్రక్క ఇంటి గుమస్తాగారి అమ్మాయి తాళాలు పట్టుకుని వచ్చి ఇచ్చి...' అక్క వెళ్లిపోయింది...ఇవిగో తాళాలు' అని వాటి నక్కడ పడేసి పారిపోయింది.

ఆ పదేళ్ళపిల్ల మాటలు అతనికి తిట్లలాగ వినిపించాయి... "ఆ చుట్టు ప్రక్కలవాళ్ళందరికీ వినిపించి" ఉంటాయి గతరాత్రి జరిగిన మాటలు. అని అనుకునేసరికి అతని రక్తం ఒక్కసారి గడ్డకట్టినట్లయింది.


తాళాలు జేబులో వేసుకుని తొందరగా అతను రైలుస్టేషన్‌కి నడిచాడు. రైలు పది నిముషాలై వెళ్లిపోయింది. నీరసంగా వెనుదిరిగి ఇంటికి వెళ్లాడు.

ఇల్లంతా శుభ్రంగా అమర్చి, శుభ్రం చేసి వెళ్లింది పార్వతి!...భార్య.. అతని గుండెలు తిరుగబడ్డాయి. తన ప్రవర్తనకి అతను సిగ్గుపడడంనుంచి బాధపడడం మొదలు పెట్టాడు. చదువుకున్నా అణకువగా తన కోర్కెలకి అనుగుణంగా వర్తిస్తూన్న ఆమెని తన చేతులతో కొట్టి పంపాడు!

ఏమైనా ఉత్తరం ఉంచి వెళ్లిందేమోనని ఇల్లంతా వెదికాడు. గదిలో టేబిల్ మీద ఫ్లాస్కు కింద చీటి కనిపించింది...వణుకుతూన్న చేతులతో తీసి, చదువుకున్నాడు!

'స్త్రీని గౌరవంగా కాకపోయినా, సాతినీచంగానైనా చూడడం మీరు నేర్చుకొంటే, మళ్లా నేను రావడం జరుగుతుంది. తిన్నగా ఇంటికే వెళ్తాను. మా వాళ్లకి మీ రసుకుంటూన్న గర్వమూ స్వోత్కర్షా లేవని మనవి. మీ రంటే దైవంగా చూసుకుంటూన్న ఆ అమాయకుల నిజరూపం



చూడడానికైనా మీరక్కడికి రావచ్చును.
పార్వతి

లోకాలన్నీ తల్లక్రిందు లౌతున్నాయి. ప్లాస్కు బరువుగా ఉందని, మూత తీశారు...ప్లాస్కు నిండా కాఫీ ఉంది! ...పార్వతి!...

శర్మకళ్లు మొదటిసారి నిజమైన పశ్చాత్తాపం కలిగించే ఆర్ద్రతని పొందాయి. విషాదం అతన్ని ముంచివేసింది.. బరువుగా మంచంమీద పడుకున్నాడు. ప్రపంచంలోని శాపాలన్ని అతనికి వినిపిస్తున్నాయ్ పార్వతి పటం మాత్రం ఎదురుగా నవ్వుతూ కనిపిస్తూ కొంత శాంతిని ఇస్తోంది.

*　　*　　*

నాలుగు రోజులు గడిచాయి. శర్మ నెమ్మదిగా మనస్సులో రేగుతూన్న తుఫానుకి అలవాటు పడుతున్నాడు. ఎన్నోసార్లు వెళ్లి, క్షమాపణ చెప్పి పార్వతిని తీసుకువద్దామని అనుకున్నాడు...కాని... అతని మనస్సు అంగీకరించలేదు. పార్వతి దగ్గర ఓటమిని అంగీకరించడానికి అతను వెనుదియ్యాడు. కాని, ఇప్పుడు అత్తవారింటికి వెళ్తే ఇంకొక ఓటమినికూడా అంగీకరించాల్సి ఉంటుంది.

—అది ఇలాగ జరిగింది...

పార్వతి అన్న కృష్ణమూర్తి పెద్ద ఉద్యోగం చేస్తున్నాడు. నెలకు ఆరు వందల రూపాయిల జీతం.

రెండు సంవత్సరాల చిల్లర అయింది. పార్వతిని పుట్టినింటికి పంపినప్పుడు ఏదో పండగకి శర్మకూడా అక్కడికి వెళ్లాడు: రాత్రి అంతా భోజనాలు చేసి కూర్చున్నారు.

'కారు కొందా మనుకుంటున్నాను బావా' అన్నాడు కృష్ణమూర్తి.

'చాలా బాగుంది. ఏది కొంటున్నావు?' అన్నాడు శర్మ కొంచెంగా తిన్న దెబ్బ బయటికి కనిపించకుండా. కృష్ణమూర్తి ఈ విషయం తనతో చెప్పడం తన దారిద్ర్యాన్ని వెక్కిరించాలనే ఉద్దేశంతోనే నని అతననుకున్నాడు.

ఇంతటిలో తమలపాకులు తెచ్చి ఇస్తోన్న శ్యామల కిలకిల నవ్వుతూ, 'బావగారు చాలా కార్లుకొనున్నారు. చెప్పండి ఏది కొంటేబాగుంటుందో!' అంది వదినె, చెల్లెయవ్వనం బావగారితో పరియాచకాన్ని పురికొల్పగా.

అంతా నవ్వారు. శర్మకికోపంవచ్చింది.

'నేను పెళ్ళినాడు భూములమీద అప్పులున్నాయనీ, దావాలున్నాయనీ చెప్పలేదూ?' అన్నాడతను తీవ్రంగా.

అంతా తెల్లబోయారు. శ్యామల పరిస్థితిని గ్రహించి, 'నేను అంతగా ఉడుక్కుంటారనుకోలేదు...' అంది నెమ్మదిగా.

పరిస్థితి ఇంకా పాడయింది...వాళ్లంతాతనని హేళన చేస్తున్నారనే నిశ్చయంతో, పార్వతిని తీసుకుని మరునాడు ఉదయమే ఇంటికివచ్చాడు. శర్మ నాటినించీ ఆగడప వీరూ ఈగడప వారూ తొక్కలేదు.

అందుకే ఈనాడు శర్మ అత్తవారింటికి పోలేకుండా ఉన్నాడు. రోజులుమాత్రం గడుస్తూనే ఉన్నాయి.

*　　*　　*

పార్వతి వెళ్లిపోయి ఇరవై రోజులయిపోయింది. నేటికీ ఒక ఉత్తరం లేదు. కోపంకొద్దీ వెళ్లిపోయినా, వీలైనంత త్వరలో వచ్చేస్తుంది అనుకున్నాడు కాని పార్వతి ఒక్క ఉత్తరమైనా వ్రాయకుండా ఇలాగ చేస్తుందని అతననుకోలేదు.

పోనీ, వెళ్లి తీసుకువస్తే?

శర్మ ఈసారి ఈ ఆలోచనకి కొంచెం వ్యధి ఇచ్చాడు...నిజంగా తన మామగారూ, ఇతరులూ, తనంటే అలాటి నీచభావాలు కలిగిఉండడం లేదేమో? మరదలు అన్న మాటలకి ఇంత పట్టింపు ఎందుకు? అప్పుడే ఏదో సమాధానం ఇస్తే సరిపోయేది!

అసలు, కథ ఇంతదూరం ఎందుకు నడవాలి? ఆరాత్రి తానెందుకంత పార్వతిని అల్లరి పెట్టాలి? పార్వతికి మాత్రం అంత తొందరగా కోపం ఎందుకు రావాలి?

శర్మ! ఛీ...ఎంత చికాకుగా ఉంది! ఇంట్లో ఎవ్వరూ లేకుండా, ఏకాకిగా బ్రతకడం...

పేపర్ బోయ్ పేపర్ వదిలిపోయాడు...శర్మ మాత్రం మామగారి ఇంటికి వెళ్లడమా మానడమా అనే ఆలోచనలోనే కొట్టుకుంటున్నాడు...

ఆలోచన ఎంతకీ తెగకపోతే రాత్రికి వాయిదా వేశాడు...'బయలుదేరడమే శ్రేయస్కరం; అన్నీ సరిదిద్దుతాను' అనుకున్నాడు శర్మ...

మరుక్షణం అక్కడ జరుగబోయేది తల్చుకుని, ఇంక ఆలోచన మానేశాడు శర్మ.

కాలక్షేపం కోసం పేపర్ తీశాడు. 'లక్ పజిల్స్' వారి 359 వ పజిల్ కి సొల్యూషన్ మొదటిపేజీలో ఉంది.

అతనికేదో తట్టింది...పరిగెట్టి వెళ్లిఆవలి గదిలో పుస్తకాలమధ్య దాచిన చిత్తుకాపీలు తీశాడు ఎంట్రీలవి.

తొందరగా తీశాడు ఒక్కొక్కటి, అల్ కరెక్ట్ సొల్యూషన్ కనిపించింది వాటిలో.

అన్ని ఎంట్రీలనీ విసిరికొట్టాడు...అతనికి ఏడుపు వచ్చింది...ఏభైవేలరూపాయిలు పోయాయి పార్వతి మూర్ఖత్వం చేత!


రు 1000 బహుమానం

లెప్రసీ క్యూర్

(రిజిష్టర్డు)

కుష్టు, బొల్లి, సుఖరోగాదులకు గ్యారంటీ చికిత్స.

అన్ని భాషలలోను కేటలాగు ఉచితం.

లక్ష్మి అండ్ కో

(రిజిష్టర్డు)

H. O. వాల్తేరు. ఆర్. యస్.

బ్రాంచీలు:

2/135 బ్రాడ్వే, మదరాసు.
గాంధినగర్, విజయవాడ.
కటక్, సికింద్రాబాదు,
రాజమండ్రి etc.

శతమూలికాది లేహ్యము

లోహాభ్రకసింధూరముతోసహా సేవించిన సమస్తసుఖవ్యాధులు, ఎఱుపు తెలుపు మచ్చలు, బగ్గలు నపుంసకత్వము నివారించి వీర్యవృద్ధి, బలము, నరముల పటుత్వము కలుగజేయును స్త్రీలబుటుకూలలు, కుసుమరోగములు, నష్టసంతానము నివారించి మంచిసంతానము కలుగజేయును. 40 దినములకు మందు రు 18.

శ్రీ భుజంగరాజ వైద్యశాల

తాళ్ళరేవు, తూర్పు గోదావరి జిల్లా.

అతను జుత్తుపీక్కున్నాడు...తనదురదృష్టం!

ఒక్కసారి రాక్షసులూ, రాసులూ తన మీదపడుతూన్నట్లు బాధపడ్డాడు శర్మ. లోకంలోని ప్రతీశాపమూ తనని వెంటాడుతూన్నట్లనిపించింది అతనికి.

అతనిలోని నాడులన్నీ తీవ్రంగా పని చేయడం మొదలుపెట్టాయి. నూరు రూపాయిలకోసం ఏభైవేలని వదులుకున్నాడు!

దురదృష్టం! పదిసార్లు స్మరించుకున్నాడు...పార్వతి మీద అతనికి చాలా కోపంవచ్చింది. లోకం అంతా తల్లక్రిందులైపోతోంది.

క్రమంగా అతనికి ఉష్ణం హెచ్చడం ప్రారంభించింది. తలనొప్పి హెచ్చవసాగింది. సెలవుకాగితం ఆఫీసుకి పంపించి పడుకున్నాడు.

ఇంక అతని ఏకాకిత్వం అతన్ని బాధించసాగింది...అడుగులకి మడుగులువత్తి అనుసరించేభార్య తనని పరిత్యజించడం చాలా కష్టమనిపించింది శర్మకి. పోయిన డబ్బు ఎలాగాపోయింది-సంసారమన్నా నిలుపుకోక...

అతని ఆలోచనలు అనేక పంథాలలో నడుస్తున్నాయి.

ఒక క్షణంలో అతను పార్వతిని క్షమ కోరుకుంటానని నిర్ణయించుకుంటున్నాడు. ఇంకొక క్షణంలో ఆమె చేసిన నేరానికి శిక్ష ఆమె ముఖం చూడకపోవడమే నని అనుకుంటున్నాడు.

ఒంట్లో బాధ హెచ్చసాగింది. చూడడానికి వచ్చిన తోటి గుమాస్తా శేషగిరి డాక్టర్‌ని తీసుకువచ్చాడు. మందిచ్చి, డాక్టర్ మరేం ప్రమాదం లేదనీ, సహాయం కోసం భార్యకి కబురు పంపమనీ చెప్పి వెళ్ళిపోయాడు.

శేషగిరి పార్వతి అన్నగారి నడిగి, అడ్రస్ తెలుసుకుని టెలిగ్రాం ఇచ్చాడు వెంటనే రమ్మని. ఈలోపున కృష్ణమూర్తి, భార్యా, వచ్చి శర్మకి సహాయం చెయ్యసాగారు. మొదట ఇదేమీ శర్మకి నచ్చలేదు. కాని, వాళ్ళు చేస్తూన్న సహాయం యొక్క అవసరమూ, లోకనింద యొక్క భయమూ అతన్ని నోరెత్తనివ్వలేదు.

* * *

కొంచెం కాఫీ త్రాగి ఆలోచిస్తూ కుర్చీలో పడుకున్న శర్మ పార్వతిని చూసేసరికి అదిరి పడ్డాడు.

'ఒంట్లో ఎలాగ ఉందండీ?' అన్నది పార్వతి ఆత్రుతగా గదిలోకి వస్తూ.

కొంచెం ఆగి, 'ఎలా ఉంటే ఏం?... కాని, నీ కెలాగ తెల్సింది?' అన్నాడు శర్మ.

పార్వతి చెప్పింది.

'పాపం! పంతం వదిలేశావేం?...నా ఎంట్రీకి ఫస్ట్ ప్రైజ్ వచ్చింది తెలుసా? నీ మూలంగా అంతా పాడయింది'

నీరసమూ, ప్రస్తుత పరిస్థితులూ ఏవీ అతను ఈ మాటలని ఉద్రేకంగా అనడానికి అడ్డం రాలేదు. పార్వతి ఆశ్చర్యంగా... 'నిజం ?!' అంది.

'రాక్షసివి' అన్నాడు శర్మ బాధగా కోపంగా.

సరిగ్గా అదే సమయంలో టెలిగ్రాం బంట్రోతు కేక వినిపించింది. పార్వతి నవ్వుతూ టెలిగ్రాం తీసుకుని శర్మకి ఇచ్చింది. 'లక్ ఏజిల్స్'లో 50000/- గెలిచినందుకు అభినందలు అది.

'ఈ రోజు ఏప్రియల్ ఫస్టుకాదూ? ఎవడో నా బాధని చూడడానికి దొంగ టెలిగ్రాం ఇచ్చాడు—నువ్వే నవ్వుతున్నావ్!'

(37-వ పేజీ చూడండి)


## మీ జిల్లా గురించి తెలుసుకోండి

అయిదేళ్లలో సిద్ధించిన అభివృద్ధిని తెలుసుకోడానికి చదవండి.

## "ఐదేళ్ల అభ్యుదయం"

మీ జిల్లా గురించి మీ ప్రాంతీయభాషలో ఒక పుస్తకం ప్రచురింపబడినది.

**పేజీలు: 96** **జిల్లా పటం** **ఫోటోల పేజీలు: 8**

అందమైన ప్రచురణ, వెల: నాలుగు అణాలు మాత్రమే

కావలసిన కాపీల ఖరీదును ముందు చెల్లిస్తూ, ఆర్డర్లు పంపవలెను. న్యూస్ ఏజెంట్లకు, పుస్తకాలమ్మువారికి, ఒకేసారిగా 100, ఇంకెక్కువ కాపీలు ఆర్డరు చేయువారికి 100 కి 33⅓ కమీషన్ ఇవ్వబడును.

**29-2-52 లోపున అందే ఆర్డర్లకు మటుకే ఈ కమీషన్ వర్తిస్తుంది**

ప్రతులకు ఈ చిరునామాకు వ్రాయండి:

## డైరెక్టరు ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ,

ఫోర్టు సెయింట్ జార్జి, మద్రాసు

"అలా దొరికిరా...చూశావురా గోపీ" అమ్మ రామం చెయ్యి వదిలింది.

"నే తీయలే. ఎందుకలా అంటారు నాన్నా ... నన్ను దొంగ అని నే తీసే టప్పుడు చూశారా?" రామం ఏడుస్తూ అడిగాడు.

అమ్మ కొద్దిగా తెల్లబోయి "వెధవా? నాలికలు రెండా నీకు?" అన్నది.

"దెబ్బలు తప్పుతుందని అన్నాను. నేనేం ప్రకాశంలాగ దొంగనా?"

"ప్రకాశానికి మించిన పగటిచుక్కవి. రానీ...మీ నాన్న..." అమ్మ తల విదిలించి వెళ్లిపోయింది.

గోపీ జాలిగా అన్న వేపు చూచేడు. "అన్నయ్యా! నువు తీశావా?"

"లేదురా...మన నిర్మల (పక్క) తోడు."

"అయితే ఇందాక నీ జేబులో డబ్బెక్కడిది?"

"నాన్నగారిచ్చారు. అట్టే డబ్బు యిచ్చారు జాగ్రఫీ పుస్తకానికి - నిన్ను తేలుపుచ్చాలని ప్రకాశందగ్గర అప్పుతీశానని అన్నాను."

"బియ్యం డబ్బాలో రూపాయి?"

"జానకి బియ్యం డబ్బామూత తీస్తుంటే గంట్రకితం ఏమో చూశానురా...అంతే.."

"తెల్లవారి టేబిల్ పై నోటుకూడా చూశావా?"

"చూశాను..."

గోపీ ఆలోచిస్తుంటే రామానికి అంత దుఃఖంలో నవ్వువచ్చింది.

"రేపు నువుగానీ, జానకిగానీ తీస్తేకూడా నా పైనే పడుతుంది. అంతే...నాకిప్పుడు తెలుస్తోందిరా గోపీ...నీకున్నంత కోపం నాకు లేకపోబట్టి..." రామం ఏడుస్తో అన్నాడు.

"కాదురా రామం...ఏడవ్వాకు...పద ...లోనికి పోదాం."

## 3

రాత్రి భోజనానికి కూర్చుంటూ నాన్నగారు అడిగారు "ఆచూకీ ఏమేనా తెలిసిందా?"

"ఆఁ. వడ్డీకి బియ్యంలో పడేసిన రూపాయీ పోయింది" నాన్నగారు కండ్లు పెద్దవి చేశారు "ఏమిటీ?"

అమ్మ మాట్లాడలేదు.

"రామంగాణ్ణి అడిగావా?"

"అడిగాను అందర్నీ...నే తియ్యలేదంటే నే చూడలేదన్నారు" నాన్నగారు అన్నం కలుపుకొంటూ చేతికి గట్టిగా తగిలితే చూచి రూపాయ ఎత్తి "ఇదిగో..."అన్నాడు నవ్వుతూ.

అమ్మ ఆశ్చర్యపోయింది "ఏమిటీ? అయ్యో! రామాన్ని అన్నామే?"

జానకి అది చూచి సంతోషంతో ఉబ్బిపోయింది. ఆ విషయం తమ్ముళ్లిద్దరికీ చెపుదామని పరుగెత్తుకొని వస్తుంటే ఎదురుగా బొమ్మని తీసుకొని గోపీ సగర్వంగా పరుగెత్తుకొనివచ్చి ఇద్దరూ ఢీకొన్నారు. అయితే ఆ రెండుప్రాణాలు భలే సంతోషంగా వున్నాయి కాబట్టి ఎవరికి వారు సర్దుకొన్నారు. "గోపీ, రూపాయి దొరికిందిరా" అంది జానకి.

"నోటుకూడా దొరికిందే" అన్నాడు గోపీ.

"ఎక్కడ?" అంది జానకి భలే సంతోషంతో.

రామం లలితని ఓదారుస్తూ ఎత్తుకొని వచ్చాడు. గోపీ నేరుగా వెళ్లి నాన్నగారి దగ్గర నిలిచాడు. నాన్నగారి కంచందగ్గర పెట్టిన రూపాయి చూచి రామం నవ్వుకొన్నాడు.

"నాన్నారూ, మీ నోటు లలిత బొమ్మ ఓణీ వేసుకొంది"

"నా పాప...నా వోణీ.." రామం చేతుల్లోనుంచీ జారి నాన్నగారి దగ్గరికి వచ్చింది లలిత, నాలుగేళ్లది

నాన్నగారు ఆశ్చర్యంతో చూశారు.

"మిద్దెపై బొమ్మలాట లాడుతున్నాది లలిత. ఎందుకో బొమ్మవైపు చూస్తే వోణీ చూడమని ఇచ్చింది లలిత"అన్నాడు గోపి.

"అయ్యో! రామం మంచివాడు" అన్నారు ఏకకంఠంతో అమ్మ, నాన్న. రామం తలాడించాడు. ★

## ధనంచేసిన దేవత

(24-వ పేజీ తరువాయి)

అతని గొంతుకలో నిరాశ స్పష్టంగా అనిపిస్తోంది.

'నవ్వేమీ లేదు...ఆ టెలిగ్రాం నిజమైనదే అని సంతోషిస్తున్నాను—మీరు అక్షరాలా ఏభైవేలూ గెల్చారు!'

శర్మ తెల్లబోయాడు.

పార్వతి చెప్తోంది...'ఔను—మీరు గెల్చారు. ఆ ఎంట్రీలు నేను తగులపెట్టలేదు. శారదకిచ్చి వాళ్ళబ్బాయి చేత డబ్బూ, అవీ పంపాను ఆ రోజునే. రశీదులు కావాలా?'

శర్మ ఆనందానికి మేరలేదు. ఆమె రెండుచేతులూ గట్టిగా పట్టుకుని దగ్గరికి తీసుకుంటూ, 'నువ్వలా ఎందుకు చేశావు?' అన్నాడు, అనుమానం తీరక మంచివార్తలని నమ్మడమే కష్టం!

'మీరు ఆ డబ్బు రెండోసారి కూడా పోతే విచారిస్తారని అలాగ చేశాను అవసరమైతే శ్యామల దగ్గర తీసుకుని మీకు వందా ఇద్దామనుకున్నాను.'

'అయితే నేను కాల్చిన కవరు?'

'అందులో ఏమీ లేదు!'

శర్మ ఆమె కళ్లల్లో ధనలక్ష్మిని చూస్తున్నట్లు చూస్తూ, గాద్గదికంగా 'ఇంత స్వార్థత్యాగం చేసిన నీకు ఎలాగ క్షమాపణ చెప్పడం?......' అన్నాడు. అతను చాలా సిగ్గుపడుతున్నాడు.

నవ్వుతూ, వస్తూన్న సంతోషాన్ని అణచుకుంటూ ఊరుకోండి...రేపు మీ వంట్లో బాగుంటే మావాళ్లని రమ్మని రాయండి - పాపం, సంతోషిస్తారు' అందిపార్వతి.

'నువ్వు నా దేవతవి!' అన్నాడు శర్మ ఆమెని హృదయానికి దగ్గరగా తీసుకుంటూ. ★

కొత్తదంపతుల కపూర్వసాధనము!

వాత్స్యాయన కామసూత్రములు

ఈ గ్రంథము శాస్త్రరీత్యా కామ సంబంధ విషయములను బోధించుచున్నది. సుఖజీవితమును ప్రారంభించు నవదంపతులు నేర్వవలసిన పలువిషయము లిందు వివరింపబడినవి. 18 సం॥ల వయస్సుకలిగి వివాహితులై క్రింది ప్రమాణ పత్రమున సంతకముచేసి పంపువారికే ఇది విక్రయింపబడును. 300 పుటలుగలిగి గ్లేజు కాగితముమీద పలు చిత్రములతో అందముగ ముద్రింపబడియున్నది వెల రు 5-0-0 వి. పి. లో పంపగోరువారు 25% డబ్బు ముందుగ పంపవలెను

శంకర్ అండ్ కంపెని

నెం 7 సుంకురామచెట్టి వీధి, మద్రాసు 1.

ప్రమాణ పత్రము

పేరు ..............................

వయస్సు ..............................

వివాహితులా అవివాహితులా ..............

చిరునామా ..............................

పైన వ్రాసిన విషయములు యదార్థములు. ఈ గ్రంధమును ఇతరులకు విక్రయించుట, బదులిచ్చుట చేయనని ప్రమాణము చేయుచున్నాము.

సంతకం ..............................